

# బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి మరణం పట్ల మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ సంతాపం



కోహెడ మండలంలోని శనిగరం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి మరణం పట్ల, కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ సంతాపం తెలిపారు.




సోమవారం 15 సెప్టెంబర్ 2025 పేజీలు : 10

# కమ్యూనిస్టు అమరుల త్యాగ ఫలితం నేటి తెలంగాణ

**ఎర్రజెండా నిరంతరం ప్రజల పక్షమే..**

**కూనంనేని సాంబశివరావు, సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే**

భూమి కోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అని,4500 మంది కమ్యూనిస్ట్ అమరుల రక్తతర్పణంతో నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణ కు విముక్తి కలిగిందని, సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు.






# యూరియా కొరతతో అన్నదాతల అవస్థలు

- తెల్లవార ముందుకే చెప్పులు పట్టా పాస్బుక్కులతో క్యూలైన్లు
- పంట చేతికి వచ్చే సమయానికి యూరియా దొరకకపోవడంతో అన్నదాత వ్యవస్థలు తప్పడం లేదంటున్నారు
- రైతు బాగుంటే రాజ్యం బాగుంటుంది ఎద్దు బాగుంటే వ్యవసాయం బాగుంటుంది
- జిల్లాలో ఎక్కడ చూసినా యూరియా కొరత తప్పడం లేదు



# ఈనెల 16న బైరాన్ పల్లి అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలి

**– సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి**

**చేర్యాల సెప్టెంబర్ 14(ప్రజాజ్యోతి):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఈనెల 16 మంగళవారం రోజున బైరాన్ పెల్లి బురుజు వద్ద జరిగే అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం రోజున చేర్యాల పార్టీ కార్యాలయంలో కొంగరి వెంకట మావో అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆముదాల మల్లారెడ్డి పాల్గొని మాట్లాడుతూ నాడు మన తెలంగాణ ప్రాంతంలో భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం దొరల జమీందారుల నైజాము రజాకార్ల ఆగడాలకు వ్యతిరేకంగా రైతులు, వృత్తిదారులు, కార్మికులు మహిళలు నాటి పీడనకు వ్యతిరేకంగా ఏకమై ఎదురు తిరిగి పోరాడి 10 లక్షల ఎకరాల భూములను సాధించు కున్నారని, వెట్టి చాకిరి విముక్తి జరిగిందని, ఈ పోరాటంలో నాలుగు వేల మంది ఆశువులు భాషారని బైరాన్ పల్లి గ్రామం పై అనేకమార్లు రజాకార్లు దాడులు నిర్వహించగా బైరాన్ పల్లి లో గ్రామ రక్షక దళం రజాకార్లను తరిమికొట్టగా బైరాన్ పల్లి పై కక్షగట్టి రజాకార్లు మోసపూరితంగా మూకుమ్మడి దాడి నిర్వహించగా ఒకే రోజు 96 మంది ని కాల్చి చంపినారని బైరానపల్లి



బురుజు వద్ద రక్తం ఏరులై పారిందని నాడు వీరమరణం పొందిన బైరాన్ పల్లి అమరవీరుల ను స్మరించుకుంటూ ఈ నెల 16న సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సంస్మరణ సభను నిర్వహించబోతున్నామని ఈ సంస్మరణ సభకు ముందు చేర్యాల గాంధీ సెంటర్ నుండి బైకు ర్యాలీ బైరాన్ పల్లి వరకు నిర్వహించనున్నామని ఈ బైకు ర్యాలీ, సంస్మరణ సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ , రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ చుక్కా రాములు లు హాజరవుతున్నారని తెలిపారు . ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి, బండ కింది అరుణ్ కుమార్, చేర్యాల పట్టణ కమిటీ సభ్యులు కార్యకర్తలు తుప్పతిరాజు, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# పెన్‌గంగ భవన్‌కు కలెక్టరేట్?

**కై లాస్‌నగర్:** నిజాం హయాంలో నిర్మించి సుమారు ఏడున్నర దశాబ్దాల పాటు జిల్లా పాలనకు వేదికై న కలెక్టరేట్ భవనం ఇక చరిత్రకు సాక్ష్యంగా నిలిచిపోనున్నట్లు తెలుస్తోంది. శిథిలావస్థకు చేరిన ఈ భవనంలోని ఏ సెక్షన్ బ్లాక్ బాల్కనీ గురువారం కుప్పకూలిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అధికారులతో పాటు ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. భవనాన్ని ఆర్‌అండ్‌బీ శాఖ సీఈ రాజేశ్వర్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. కార్యాలయ ముందరి భాగం పటిష్టంగానే ఉన్నట్లుగా భావించినా జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో తరలించడమే ఉత్తమమని కలెక్టర్‌కు నివేదిక ఇచ్చినట్లుగా తెలుస్తోంది. ఇంజినీరింగ్ అధికారుల బృందం సైతం ఇదే అభిప్రాయం వ్యక్తం చేసిన నేపథ్యంలో జిల్లా పాలనాధికారి కూడా తరలింపే ఉత్తమమని భావిస్తున్నట్లు సమాచారం. ఉన్నతాధికారుల ఆదేశాలతో కలెక్టరేట్‌లోని ఆయా విభాగాల అధికారులు నిర్వహణకు అనువైన భవనాలను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. శనివారం కొన్నింటిని పరిశీలించి ఫైనల్ కూడా చేశారు. అయితే కలెక్టరేట్ తరలింపుపై మాత్రం రేపటి వరకు స్పష్టత వచ్చే అవకాశమున్నట్లు తెలుస్తోంది. జిల్లా పాలనకు కేంద్రబిందువైన కలెక్టరేట్‌ను తాత్కాలికంగా పక్కనే ఉన్న ఇరిగేషన్ శాఖకు సంబంధించిన పెన్‌గంగ భవన్‌కు మార్చాలని భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. అధునాతన వసతులతో కూడిన ఈ భవనం ఇటీవలే నిర్మించారు. కలెక్టర్, అదనపు కలెక్టర్ చాంబర్లతో పాటు అన్ని సెక్షన్ల నిర్వహణకు అనుకూలంగా ఉండనున్నట్లుగా భావిస్తున్నారు. పైగా ప్రస్తుత కలెక్టరేట్‌కు ఆనుకునే ఉండటంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు సైతం అందుబాటులో ఉండనుంది. కలెక్టర్ నిర్ణయం మేరకు కార్యాలయ తరలింపు సోమవారం వరకు స్పష్టతవచ్చే అవకాశముంది.

**కలెక్టరేట్ మార్గాల మళ్లింపు..**

కలెక్టరేట్‌లో కూలిన శిథిలాల తొలగింపు పూర్తి కానందున ప్రజల భద్రత దృష్ట్యా ప్ర వేశ, బయటికి వెళ్లే మార్గాలను మార్చినట్లు కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. అధికారిక కార్యక్రమాల కోసం సీపీవో, డీసీవో కార్యాలయం, కలెక్టర్ సమావేశ మందిరం, ఎస్‌బీఐ వైపు నుంచి ట్రెజరీ కార్యాలయానికి ప్రవేశం ఉంటుందని పేర్కొన్నారు. వెనుక వైపు నుంచి ఉన్న ర్యాంపు ద్వారా డీపీఆర్వో కార్యాలయం, ఆధార్ కేంద్రానికి అనుమతించనున్నట్లు తెలిపారు. అధికారులు, ప్రజలు పోర్టికో/మెయిన్ డోర్ ద్వారా కలెక్టరేట్ కాంప్లెక్స్‌లోకి ప్రవేశించవద్దని విజ్ఞప్తి చేశారు.

# ఉమ్మడి జిల్లాలో గణనీయంగా పెరిగిన సాగు విస్తీర్ణం

**మహబూబ్‌నగర్ :** పదేళ్ల క్రితం ఎటు చూసినా ఎండిన పంటలు.. బీళ్లుగా మారిన భూములు. ఫలితంగా ఉపాధి కోసం కుటుంబాలతో సహా తట్ట, బుట్ట, పార పట్టుకుని ముంబై, హైదరాబాద్ వంటి ప్రాంతాలకు బస్సుల్లో కిక్కిరిసి వెళ్తున్న హృదయ విదారక దృశ్యాలు ఇప్పటికీ కళ్ల ముందు కదలాడుతుంటాయి. అలా వలసలకు కేరాఫ్‌గా నిలిచిన పాలమూరు జిల్లా హరితవనంగా మారింది. సాగునీరు లేక నెర్రెలు బారిన వ్యవసాయ భూముల్లో సిరుల పంట పండుతోంది. ఏటేటా సాగు గణనీయంగా పెరుగుతుండగా.. భూమికి పచ్చని రంగు వేసినట్లు కొత్త శోభను సంతరించుకుంది.

ఉమ్మడి పాలమూరు జిల్లాలో వానాకాలం సాగుకు సంబంధించి మొత్తంగా అన్ని పంటలు కలిపి 18 లక్షల ఎకరాలకు పైగా సాగయ్యాయి. మూడేళ్లుగా కొంత అటు ఇటుగా స్వల్పంగా లెక్కలు మారుతూ వస్తున్నాయి. 2023లో 18,24,268 ఎకరాలు కాగా.. 2024లో 18,11,953 ఎకరాల్లో పంటలు సాగైనట్లు అధికారిక రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది సాగు స్వల్పంగా పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 18,07,052 ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేశారు. అదును దాటే సమయానికి అంటే వారం రోజుల్లో ఉమ్మడి జిల్లాలో మరో 50 వేల ఎకరాల్లో వరి నాట్లు పడే అవకాశం ఉందని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. ఉమ్మడి జిల్లాలో రైతులు ప్రధానంగా వరి, పత్తి, మొక్కజొన్న సాగుచేస్తున్నారు. ఏటేటా వీటి సాగు గణనీయంగా పెరుగుతూ వస్తోంది. వరి 2023 ఖరీఫ్ సీజన్‌లో 7,76,311 ఎకరాలు, గతేడాదిలో 8,09,784 ఎకరాల్లో సాగు కాగా.. ఈ సంవత్సరంలో ఇప్పటివరకు 7,90,515 ఎకరాల్లో సాగైంది. మరో 50 వేల ఎకరాల్లో వరి సాగు కానుండగా.. 8.40 లక్షల ఎకరాలకు చేరుకోనుంది. ఉమ్మడి పాలమూరులో 2023లో 6,67,824 ఎకరాల్లో, 2024లో 6,04,004 ఎకరాల్లో పత్తి సాగు కాగా.. ఈ ఏడాది 7,05,739 ఎకరాల్లో రైతులు తెల్లబంగారం పంట వేశారు. గతేడాదితో పోలిస్తే 1,01,735 ఎకరాల్లో పత్తి సాగు పెరిగినట్లు తెలుస్తోంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 2023 వానాకాలంలో 1,00,816 ఎకరాల్లో, 2024లో 85,476 ఎకరాల్లో రైతులు మొక్కజొన్న సాగు చేశారు. ఈ ఏడాది ఇదే సీజన్‌లో 1,09,708 ఎకరాల్లో మొక్కజొన్న సాగైంది. గతేడాదితో పోలిస్తే 24,232 ఎకరాల్లో మొక్కజొన్న సాగు పెరిగినట్లు స్పష్టమవుతోంది. గతేడాదితో పోలిస్తే నాగర్‌కర్నూల్ జిల్లాలో 28,634 ఎకరాల్లో పంటల సాగు పెరిగింది.

# కమ్యూనిస్టు అమరుల త్యాగ ఫలితం నేటి తెలంగాణ

**ఎర్రజెండా నిరంతరం ప్రజల పక్షమే..**

**కూనంనేని సాంబశివరావు, సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే**




**గజ్వేల్ సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి** భూమి కోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అని,4500 మంది కమ్యూనిస్ట్ అమరుల రక్తతర్పణంతో నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణ కు విముక్తి కలిగిందని, సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. .తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా ఆదివారం రోజున సిద్దిపేట జిల్లా జగదేవ్ పూర్ మండలం దౌలపూర్ గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు,సీపీఐ నాయకులు, ఆ గ్రామ మాజీ సర్పంచ్ కామ్రేడ్ కె.భీమన్న గారి స్థూప ఆవిష్కరణ లో భాగంగా దౌలపూర్ గ్రామంలో గాంధీ చౌరస్తా నుండి స్థూపం వరకు డప్పు చప్పుళ్లతో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం స్థూప ఆవిష్కరణ చేసి బహిరంగ సభ నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు గారు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ బ్రిటిష్ ముష్కరుల పాలన నుండి భారతదేశానికి ఆగస్టు 15 1947 న స్వాతంత్ర్యం వచ్చిన తెలంగాణను నిజాం నవాబు తమ ఆధీనంలో పెట్టుకుని హైదరాబాద్ ప్రత్యేక దేశంగా పాలన సాగిస్తూ దొరలు, దేశముఖ్ లు,జమిందార్ లు,జాగిర్దార్ లను, రజాకార్ల తో తెలంగాణ ప్రజలను పన్నుల రూపాల్లో, చిత్రహింసలకు గురి చేస్తున్న రోజుల్లో బద్దం ఎల్లారెడ్డి,రావి నారాయణ రెడ్డి,మాక్దూమ్ మోహినోద్దీను,అనభేరి ప్రభాకర్ రావు తదితర కమ్యూనిస్ట్ నాయకులు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంకు పిలుపునిచ్చి ప్రజల చేత బందుకులు పట్టించి నిజాం పాలనకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం బీకర పోరాటం నిర్వహించారన్నారు. .భారత కమ్యూనిస్ట్ పార్టీ నాయకత్వం లో 4500 మంది అమరుల ప్రాణత్యాగంతో నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణకు స్వాతంత్రం సిద్ధించిందని అన్నారు.. ,కొన్ని పార్టీలు ఈ చరిత్ర ను వక్రీకరిస్తున్నాయని, హిందూ ముస్లిం ల గోడవగా,వల్లభాయ్ పటేల్ సైనిక చర్య తో భారత దేశంలో హైదరాబాద్ ను విలీనం చేసారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.. తెలంగాణ రాష్ట్రంలో సిపిఐ పార్టీగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలు పక్షాన నిరంతరం పోరాడుతామని పేదవాడికి అండగా ఎర్రజెండా ఉంటుందని ఆయన అన్నారు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న అమరులను స్మరించుకుంటూ వారి యొక్క పోరాట స్ఫూర్తితో యువ కమ్యూనిస్టులు పాలక ప్రభుత్వాల విధానాలపైన పోరాటాలు నిర్వహించాలని అన్నారు... ఈ కార్యక్రమంలో సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, రిటైర్డ్ జడ్జ్ జయసూర్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బట్టు దయానంద రెడ్డి, యెడల వనేశ్, కొమ్ముల భాస్కర్, కిష్టపురం లక్ష్మణ్, జేరిపోతుల జనార్దన్, జిల్లా కౌన్సిల్ సభ్యులు శివలింగ కృష్ణ, స్వర్గం రాజేశం, నర్సింహారెడ్డి, ప్రజాసంఘాల నాయకులు సంగెం మధు, రామగళ్ల నరేష్, మిట్టపల్లి సుధాకర్, వేల్పుల ప్రసన్న కుమార్, కానుగుల రామనకర్, భీమన్న కుటుంబ సభ్యులు, పార్టీ సానుభూతి పరులు,దౌలపూర్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# యూరియా కొరతతో అన్నదాతల అవస్థలు...





- తెల్లవార ముందుకే చెప్పులు పట్టా పాస్బుక్కులతో క్యూలైన్లు
- పంట చేతికి వచ్చే సమయానికి యూరియా దొరకకపోవడంతో అన్నదాత వ్యవస్థలు తప్పడం లేదంటున్నారు
- రైతు బాగుంటే రాజ్యం బాగుంటుంది ఎద్దు బాగుంటే వ్యవసాయం బాగుంటుంది
- జిల్లాలో ఎక్కడ చూసినా యూరియా కొరత తప్పడం లేదు

**మనోహరాబాద్, సెప్టెంబర్ 14 ( ప్రజా జ్యోతి )** యూరియా కొరతతో అన్నదాతలకు తప్పని అవస్థలు యూరియా కోసం తెల్లవారుజాము నుంచే చెప్పులు పట్టా పాస్ పుస్తకాలు ఆధార్ కార్డులు క్యూ లైన్ లో పెట్టి యూరియా కోసం ఎదురుచూస్తున్నారు. పంట చేతికొచ్చే సమయానికే యూరియా దొరకకపోవడంతో మొక్కజొన్న వరి పంటలు ఎదగడం లేదని రైతుల ఆవేదన చెందుతున్నారు. రైతు బాగుంటే రాజ్యం బాగుంటుంది, ఎద్దు బాగుంటే వ్యవసాయం బాగుంటుంది, అని అన్నదాతలు కాంగ్రెస్ ప్రభుత్వం పై విరుచుకుపడుతున్నారు. రైతులకు యూరియా అందించలేని ప్రభుత్వం అసమార్థత పాలన కొనసాగిస్తున్నారని ఉమ్మడి మెదక్ జిల్లా వాసులు ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని ఇప్పించలేకపోతుందని రైతులకు యూరియా అందించాలని అసమర్థుల పాలన మానేసుకొని ఇంట్లలో కూర్చోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు. ఈరోజు వస్తుంది యూరియా అని మాయ మాటలు చెప్పి తర్వాత ఈరోజు రావడం లేదు అనడంతో జాతీయ రహదారులపై రాస్తారోకోలు ధర్నాలకు దిగాల్సి వస్తుందని అన్నదాతలు తన గోడు విలపించుకుంటున్నారు. పంటలు చేతికి రాక యూరియా దొరకక ఈటీ వల్ల కురిసిన కుండపోత వర్షానికి పంటలు నష్టపోయి అప్పుల పాలయ్యామని రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రైతులకు యూరియా తెప్పించాలని రైతుల కోరుతున్నారు.

# పట్టణంలో పల్లె తేడా లేకుండా జనం గుండెల్లో ఆపద్బాంధవుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు.



**కల్హే ర్. 14.సెప్టెంబర్. ట ప్రజా జ్యోతి ఈ** కల్హే ర్. నిజాంపేట్. కంగ్టి నారాయణఖేడ్. నాగిలగిద్దా తదితర మండలాలలో జనం మెచ్చిన జననేత . పి చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన మున్సిపాలిటీ లోని వారి వెంకటేశ్వర థియేటర్ లో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జనహృదయనేత ఆపదలోఉన్న అంటే నేనున్నా అని అండగా నిలిచే నేత మన ప్రియతమ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన వేడుక సినిమా థియేటర్లు జరుపుకోవడం జరిగింది. మీరు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ యువత కీ చేదోడువాదుడుగా సలహాలు సూచనలు చేస్తూ నిరంతరం కృషి చేస్తున్న పిసిఆర్ ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ మనస్ఫూర్తిగా జన్మదిన శుభాకాంక్షలు బర్తడే వేడుకలో వెంకటేశ్వర థియేటర్ నందు మేనేజర్ సుభాష్ గౌడ్ వేడుకల్లో మున్సిపల్ పట్టణంలోని కాంగ్రెస్ నాయకులు భానాపురం రాజు ముదిరాజ్. విట్టల్ మాజీ ఎంపిటిసి.కట్ట సంజీవ్ రెడ్డి . మజారుద్దీన్. మారుతి రావు మాజీ వార్డు సభ్యులు. సంగ్రామ్ రాథోడ్. ఇమ్రాన్. వీరేశం. యాదులాల్. భగవాన్ నగేష్. హాజీ. సంజు. పవన్ రాథోడ్. వెంకటేశం సేట్. శ్రీనివాస్ గౌడ్.

# భారతీయ రాష్ట్ర సమితి తోనే రైతు సంక్షేమం సాధ్యం

:. మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి



**కల్హే ర్. 14. సెప్టెంబర్ ట(ప్రజా జ్యోతి ఈ** బి. అర్. ఎస్ తోనే రైతులకు మేలు జరుగుతుందని ఖేడ్ మాజీ మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. పలువురు నాయకులు పార్టీలో చేరిన సందర్భంగా కల్హేర్ మండలం ఖానాపూర్లో ఆయన మాట్లాడారు. గతంలో బీ. అర్. ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృషి చేసిందని, ఇతర వేరే పార్టీలతో అయితే సంక్షేమం సాధ్యం కాదని తెలుసుకొని, బీజేపీ ని వదిలి, తమ బీ అర్ ఎస్ పార్టీలో నాయకులు చేరారని చెప్పారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను విస్మరించిందని మండిపడ్డారు. రెండు లక్షల వరకు రూపాయలను రుణమాఫీ చేయడంలో విఫలమైందని. రైతులకు రైతు భరోసా లో ఎగనామం పెట్టిందని సకాలంలో అందించిన మా పార్టీ ఘనత యూరియాను నేడు క్యూలైన్లతో రైతులు పడరాని ఘోషలు. పడుతూ పోలీసుల దెబ్బలు తింటున్నారని రైతులు సుఖ సంతోషాలతో లేరని సస్యశ్యామలమైన తెలంగాణకు అందించిన పార్టీ కేవలం టిఆర్ఎస్ పార్టీ అని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి తెలిపారు

## స్థానిక ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థులను బరిలోకి దింపుతాం

ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు అలిగే జీవన్



**కల్హే ర్. 14.సెప్టెంబర్. ట(ప్రజా జ్యోతి ఈ** సంగారెడ్డి జిల్లా రానున్న స్థానిక ఎన్నికల్లో రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి జడ్పీటీసీ, ఎంపిటిసి, సర్పంచ్, వార్డు మెంబర్ల ను బరిలోకి దింపుతామని ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు, న్యాయవాది అలిగే జీవన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ ఆదేశాల మేరకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులను బరిలోకి దింపుతామని బీసీలకు 50, ఎస్సి, ఎస్టీ, మత మైనారిటీ, అగ్రకుల పేదలకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. కాంగ్రెస్, బీఆరెస్, బీజేపీ పార్టీ లు పేదలకు అధికారం దూరం చేస్తున్నాయని, ఎన్నికలు అంటే కోట్ల రూపాయలు ఖర్చు చేయాలనీ పేద వర్గాల ను ఎన్నికల్లో పాల్గొనకుండ డబ్బు రాజకీయం ఇక సాగదని అన్నారు. ప్రజల కు సేవ చేసే యువ నాయకులు, సామాజిక సేవకులు, విద్యావంతులు, మేధావులు, ఎన్నికల్లో పోటీలో ఉండాలని కోరారు. ధనవంతులు ఎన్నికల్లో ఓట్లు కొని ప్రజా ధనం లూటి చేస్తున్నారని ఆరోపించారు. సమసమాజం నిర్మాణం కావాలంటే సేవా దృక్పథం కలిగిన వ్యక్తులు ఎన్నికల్లో గెలుపొందాలని, త్వరలో నే అభ్యర్థులను ఎంపిక చేస్తామని అలిగే జీవన్ తెలిపారు.

## విద్యార్థుల బ్రతుకులతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

పిజు బకాయిల పై ప్రభుత్వం నిర్లక్ష్యం ఎందుకు

ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సి హెచ్. అశోక్



**కల్హే ర్ 14. సెప్టెంబర్ ట(ప్రజా జ్యోతిఈ** రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ ఫీజులు చెల్లించకపోతే విద్యార్థులు చదివేది ఎలాకళాశాలలు బంద్ చేస్తున్న ప్రభుత్వం మౌనం రాష్ట్రంలో 8550 వేల కోట్ల రూపాయలు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ మొండి బకాయిలు విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఎందుకు ఆడుతుందన్నారు ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్ అశోక్ తెలియజేశారు పెండింగ్ లో ఉండడంవల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతుందని ఆయన అన్నారు విద్యార్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సవితి ప్రేమ చూపుతుందని రేవంత్ రెడ్డి సర్కార్ విద్యార్థుల భవిష్యత్తో ఆటాడుతుందని అన్నారు విద్యాశాఖ తన దగ్గర పెట్టుకొని విద్యార్థులకు న్యాయం చేయడానికి ఎందుకు అంత అలసట ఒకవైపు ప్రైవేట్ కళాశాలలో బందుకు పిలుపునిచ్చిన మౌనంగా ఉండడం సిగ్గుచేటు అన్నారు ఇకనైనా ప్రభుత్వం విద్యార్థులపై వివక్షత మాని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తక్షణమే పెండింగ్ బకాయిలను విడుదల చేసి ప్రజా ప్రభుత్వమని నిరూపించుకోవాలన్నారు విద్యార్థులకు న్యాయం చేయకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవాల్సి వస్తుందన్నారు

# కుల మత తరతమ్యం లేకుండా అందరం అన్న దమ్ములుగా కలిసి మెలిసి ఉండాలి.

చర్చి నిర్మాణ పనుల కొరకై ఆర్థిక సహాయం అందిస్తాం.
సుప్రీమ్ కోర్టు న్యాయవాది ముఖిమ్,శ్రీధర్ రెడ్డి, సిరిగిరి కృష్ణమూర్తి.

**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని తొగర్ పల్లి గ్రామంలో పాస్టరెట్ సి ఎస్ ఐ చర్చి కమిటీ ఆహ్వానం మేరకు గ్రామ యువ నాయకులు ప్రశాంత్ గౌడ్ పెద్దలు మన్ బీన్ ఫౌండేషన్ చైర్మన్ ప్రముఖ సుప్రీమ్ కోర్టు న్యాయవాది ముఖిమ్,మల్కాపూర్ మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి బీసీ సంక్షేమ సంఘము అధ్యక్షులు సిరిగిరి మాట్లాడుతూ కుల మత తరతమ్యం లేకుండా అందరం అన్న దమ్ములుగా కలిసి మెలిసి ఉండాలి ఐక్యతో ఉండాలని వారు తెలిపారు మరియు తొగర్ పల్లి గ్రామం లో నూతనంగా నిర్మిస్తున్న చర్చి నిర్మాణానికి ముఖిమ్ అన్న తన వంతుగా సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. మరియు మల్కాపూర్ మాజీ సర్పంచ్



శ్రీధర్ రెడ్డి 51000/- రూపాయలు అందించారు ఇట్టి కార్యక్రమం లో చర్చి పాస్టర్ మధు కుమార్,సంఘ కమిటీ సభ్యులు మాజీ ఎంపిటీసీ రాజు,సాగర్,వినయ్,రవి, పోచయ్య, దావీదు,సామెల్, మోష, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.రి

# సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ప్రజా పోరాటాలు నిర్మిస్తాం..

భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి నుండి విముక్తి కోసం పోరాడింది ఎర్రజెండానే..
సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్.

**కొండాపూర్ ప్రజా జ్యోతి** భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి నుండి విముక్తి కోసం పోరాడింది ఎర్రజెండానే.. అని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను మతోన్మాద శక్తులు వక్రీకరిస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ అన్నారు..ఏకొండాపూర్ మండలపరిధిలోని గంగారం గ్రామంలో ఆదివారం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవం సభ జరిగింది.. ఈ సభకు ముఖ్యఅతిథిగా అతిమేల మానిక్ హాజరై మాట్లాడుతూ నాడు దేశముకులకు జమీందారులకు నిజం నిరంకుశ రాచరిక వ్యవస్థ వ్యతిరేకంగా దోపిడికి గురవుతున్న పేద ప్రజలను ఐక్యం చేసి కమ్యూనిస్టు పార్టీ పోరాడిందని అన్నారు. మట్టి మనుషులను తట్టి లేపి బాంచన్ దొర అన్న వాళ్లతో దొరలను ఉరికించిన చరిత్ర ఎర్రజెండా పోరాటానికి ఉందని అన్నారు.. పదిలక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర ఎర్రజెండాకు ఉందని అన్నారు. ఈ పోరాటంలో 4,000 మంది ప్రాణాలు అర్పించిన వారసులు కమ్యూనిస్టులు తప్ప మరో కాదని అన్నారు.. ఏ మాత్రం సంబంధం లేని మతోన్మాద శక్తులు ఆ పోరాటానికి మేము వారసులోమని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. తెలంగాణ



రైతాంగ సాయుధ పోరాట ఆశయాన్ని కొనసాగించడంలో పాలకవర్గాలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. ప్రస్తుతం దేశ సంపాదన కొల్లగొట్టి బడా బాబులకు కట్టబెడుతున్నారని అన్నారు కంపెనీలు త్రిబుల్ ఆర్ రింగ్ రోడ్లు అభివృద్ధి పేరుతో పేదల భూములు ప్రభుత్వ భూములు కారు చౌక కట్టబెడుతున్నారని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో నేటి ప్రజావ్యతిరేక విధానాలపై సమశీల పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు ఎర్రజెండా ఆధ్వర్యంలో భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ వార్షికోత్సవ సభలో కొండాపూర్ మండల కార్యదర్శి కె రాజయ్య, మండల కమిటీ సభ్యులు బాబురావు, ప్రవీణ్ నాయకులు, అనిల్,సద్దాం, రామ్ చరణ్, ఆంజనేయులు, కృష్ణ,ఎస్ఎఫ్ఐ,జిల్లా సహాయ కార్యదర్శి అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

# 17న రాయపోల్ మండల తాపీ కార్మిక సంఘం సమావేశం

మండల నాయకులు పెద్దోళ్ళ ఆంజనేయులు


**రాయపోల్ సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి.** రాయపోల్ మండల తాపీ కార్మిక సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నట్లు మండల తాపీ కార్మిక సంఘం సీనియర్ నాయకులు పెద్దోళ్ళ ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. మండలంలోని ప్రతి గ్రామంలోని తాపీ కార్మికులు. సెంట్రింగ్ కార్మికులు. పెయింటింగ్ కార్మికులు. ఎలక్ట్రిషన్. ప్లంబర్. కార్పెంటర్ తదితర రంగాలకు చెందిన కార్మికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నూతన కార్యవర్గంలో పాలుపంచుకోవాలని ఆయన సూచించారు. తాపీ కార్మిక సంఘం లేకపోవడం వలన కార్మికులకు



అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఈ నేపథ్యంలో మండల కమిటీ వేసుకుంటే అందరికీ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన గుర్తు చేశారు. తాపీ కార్మిక సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొని. రిజిస్ట్రేషన్ చేసుకుని ప్రభుత్వం కార్మికులకు అమలు చేస్తున్న హక్కులను సాధించుకోవాలని ఆయన పేర్కొన్నారు. కార్మికులకు చెందాల్సిన న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు. కావున ఈనెల 17న రాయపోల్ లో జరిగే తాపీ కార్మిక సంఘం నూతన కార్యవర్గానికి మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన కార్మికులు తరలిరావాలని ఈ సందర్భంగా ఆంజనేయులు పిలుపునిచ్చారు.


# టెట్ పరీక్ష నుండి ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలి

పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు
ఎల్. మల్లారెడ్డి



**మెదక్ (ప్రజాజ్యోతి )** 2010 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుండి మినహాయింపు ఇవ్వాలని పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎల్. మల్లారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.ఆయన ఆదివారం మెదక్ లో మాట్లాడుతూ ఇటీవల సుప్రీంకోర్టు తీర్పునిస్తూ సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ తప్పనిసరి చేయడం బాధాకరమన్నారు. కావున ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని కోరారు. అదేవిధంగా టెట్ సిలబస్ లో మార్పులు చేయాలని సూచించారు. ఏ సబ్జెక్టు బోధించే ఉపాధ్యాయుడు అదే సబ్జెక్టులో టెట్ పరీక్ష రాసే వీలు ఉండాలన్నారు. అదేవిధంగా అర్హత మార్కులు కులాలవారీగా కాకుండా అందరికీ ఒకే రకంగా ఉండాలని, 40% అర్హత మార్కులుగా నిర్ణయించాలని ఆయన డిమాండ్ చేశారు.

# గ్రామ గ్రామాన భాజపా సేవ కార్యక్రమాలు.



**కొల్చారం (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 14:** ఈనెల 17వ తారీకు నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు గ్రామ గ్రామాన భాజపా సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మండల అధ్యక్షులు పంతులు హరీష్ తెలిపారు. ఆదివారం నాడు మండలంలో సేవా పక్షం మండల స్థాయి కార్యాశాల మండల అధ్యక్షుడు హరీష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు వెల్మకన్న మాజీ సర్పంచ్ రాజేందర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రాజేందర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తేదీన దేశ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా 17 తేదీ నుండి అక్టోబర్ 2 తేదీ వరకు 15 రోజులు సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు .రక్తదాన శిబిరాలు, అమ్మ పేరుతో మొక్కలు నాటడం, కుల వృత్తుల వారిని మరియు రిటైర్డ్ అధికారులను సన్మానించడం ప్రభుత్వ ఆసుపత్రిలో పాఠశాలల్లో పండ్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ నాయకులకు నిర్దేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు చిట్కుల గిరి, పల్లె రవికాంత్, మండల ఉపాధ్యక్షుడు రవి గౌడ్, మండల కార్యదర్శి బాబా గౌడ్, బిజెపి మండల కోశాధికారి శివలాల, గిరిజన మోర్చ మండల అధ్యక్షుడు పూల్ సింగ్, మెదక్ జిల్లా కౌన్సిల్ మెంబర్ శేఖర్ యాదవ్, సేవా పక్షం మండల కన్వీనర్ హర్షవర్ధన్ రెడ్డి, కోకన్వీనర్ సంగమేష్, మాలవత్ అంజా, బిజెపి జిల్లా నాయకులు అంజా గౌడ్, ఘనపూర్ పూర్ బూత్ అధ్యక్షులు మహేష్, అంసాన్ పల్లి బూత్ అధ్యక్షులు శివ, రంగంపేట పోచందర్, మండల సీనియర్ నాయకులు రంగా గౌడ్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఐకెపి సిసి కిష్టయ్య కుటుంబాన్ని పరామర్శించిన డిబిఎఫ్ నేతలు.

దౌల్తాబాద్ సెప్టెంబర్ 14 : ప్రజా జ్యోతి ఇందిరా క్రాంతి పథం దొమ్మాట క్లస్టర్ కో- ఆర్డినేటర్ జెర్ర కిష్టయ్య , తెలంగాణ ఉద్యమకారుడు ముత్యాల మహిపాల్ కుటుంబాలను పరామర్శించడం జరిగిందని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి. శంకర్,ఆస శ్రీరాములు అన్నారు. ఆదివారం దౌల్తాబాద్ మండలం ముత్యంపేట గ్రామంలో ఇటీవల జెర్ర కిష్టయ్య మాతృమూర్తి , ముత్యాల మహిపాల్ మాతృమూర్తి మరణించారు. ఈ విషయం తెలుసుకొని వారి కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరా క్రాంతి పథం దొమ్మాట క్లస్టర్ కో- ఆర్డినేటర్ గా పనిచేసే ముత్యంపేట గ్రామానికి చెందిన జెర్ర కిష్టయ్య మాతృమూర్తి జెర్ర లచవ్వ వారం రోజుల క్రితం మరణించారు. అలాగే తెలంగాణ ఉద్యమకారుడు ముత్యాల మహిపాల్ మాతృమూర్తి ముత్యాల రాజవ్వ కూడా వారం రోజుల క్రితం మరణించారు. ఇట్టి విషయం తెలుసుకొని వారి



కుటుంబాలను పరామర్శించడం జరిగిందన్నారు. ఇద్దరు మాతృమూర్తులు వారం రోజుల క్రితమే మృతి చెందడం బాధాకరమని, వారి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అధైర్యపడవద్దని మనోధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పుట్ట రాజు, సామాజిక కార్యకర్త స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.

**25 సంవత్సరాల ఆత్మీయ కలయిక.**

**దౌల్తాబాద్ సెప్టెంబర్ 14: ప్రజా జ్యోతి** 25 సంవత్సరాల తర్వాత బాల్యమిత్రులు ఒకచోట కలుసుకోవడం చెప్పుకోలేని మధుర అనుభవం. దౌల్తాబాద్ మండల కేంద్రం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-2001విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థిని, విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన్ని ఏ ఆర్ గార్డెన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులతో పాటు విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుని ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు గురువులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానంలో గౌరవాన్ని పొందినప్పుడే ఉపాధ్యాయులకు పూర్తి గుర్తింపు లభిస్తుందని విద్యార్థులు ఉన్నతని తెలుపుకుంటే చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. గురువులు చూపించిన సన్మార్గంలో నడిచి ప్రస్తుతం ప్రతి విద్యార్థి వివిధ వృత్తుల్లో, ప్రభుత్వ ఉద్యోగాల్లో కొనసాగుతూ ఆనంద జీవితాన్ని గడుపుతున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల ప్రేమకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. అనంతరం గురువులను సన్మానించారు.




ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులుఉపాధ్యాయులు, లింగారెడ్డి, వీర ప్రతాప్ గౌడ్, నర్సారెడ్డి, నాగిరెడ్డి, ఆది నర్సింలు, బ్రహ్మం, లక్ష్మణ్ గౌడ్, షరీఫ్, శ్రీనివాస్, ప్రసాద్, విద్యార్థులు, హనుమంత్, రమేష్, నరేష్, సత్యపాల్,ముక్త్యార్, మంగ, కవిత, స్వప్న, మాధవి, వనిత, రేష్మ, యాదగిరి, అశోక్, రాజు, కృష్ణ,మల్లేష్, రాజశేఖర్ రెడ్డి, నందు, సతీష్, అఖిల్, బాలమల్లు, రాములు, రాజు, నర్సింలు, నాగేందర్, పాల్గొన్నారు.

# తోటపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం






**బెజ్జంకి సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి) :** మండలంలోని తోటపల్లి గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ బోయినపల్లి నర్సింగరావు విజ్ఞప్తి మేరకు, లయన్ బోయినపల్లి అశోక్ రావు, లయన్ బోయినపల్లి సరళ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరంను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరానికి గ్రామ ప్రజల నుండి అపూర్వ స్పందన లభించింది. గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ బోయినపల్లి నర్సింగ రావు మాట్లాడుతూ, వైద్య శిబిర ఏర్పాటుకు కృషి చేసిన లయన్ బోయినిపల్లి అశోక్ రావు, లయన్ బోయినపల్లి సరళకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ శిబిరంలో సుమారు 50వేల రూపాయల విలువైన మందులు, పరికరాలు ఉచితంగా అందజేయడం జరిగిందని, వైద్య శిబిరంలో పాల్గొని విజయవంతం చేసిన గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వృద్ధులకు చేతికర్రలు, మోకాళ్ళ నొప్పులతో బాధ పడుతున్న వారికి మోకాళ్ళ పట్టీలను అందజేసి, మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లయన్ పాత కిరణ్ కుమార్, సెక్రటరీ లయన్ రొండ్ల ప్రభాకర్ రెడ్డి, లయన్ చోళ్ళేటి శివకుమార్, లయన్ ఒంటెల రెడ్డి, లింగారెడ్డి, యువకులు, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి చిత్రాన్ని సబ్బుబిళ్ళ మీద అద్భుతంగా

**చిత్రించి అందించిన రామకోటి రామరాజు**

**సృష్టిలో తల్లిని మించిన దైవం మరొకటి లేదు**



**రాయపోల్ సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి** తల్లిని మించిన దైవం సృష్టిలో మరొకటి లేదని, అలాంటి తల్లిని కోల్పోవడం చాలా బాధాకారం అని సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి గారి మాతృమూర్తి ఇటీవలే వజ్రమ్మ మృతి చెందిన విషయం మనకు తెలిసిందే. వజ్రమ్మ చిత్రాన్ని సబ్బుబిళ్ళ మీద అద్భుతంగా చిత్రించి శనివారం నాడు దశదినకర్మ సందర్భంగా జగదేపూర్ వంటేరు ప్రతాప్ రెడ్డి గారికి అందించారు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఎవరు ఆపదలో ఉన్న నేనున్నాను అని ఎందరినో ఆదుకున్న మహావ్యక్తి ప్రతాప్ రెడ్డి అని వారి మాతృమూర్తి దూరమవ్వడం చాలా బాధాకరం అన్నారు. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మా అమ్మ గారి చిత్ర పటాన్ని అద్భుతంగా చిత్రించి స్వయంగా తీసుకొచ్చి ప్రేమతో నాకు అందివ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు.

## నిండు నూరేండ్ల పండుగ



**- వేడుకల్లో పాల్గొన్న నాలుగు తరాలు**

**- సందడిగా.. ఆహ్లాదంగా**

**- సిద్దిపేట,సెప్టెంబర్ 14(ప్రజాజ్యోతి):-** మనిషి జీవిత కాలం నూరేండ్లు. ఎవరైనా దీవించే సమయంలో కూడా నిండు నూరేండ్లు పిల్లా పాపాలతో ఉండాలంటూ దివీస్తుంటారు.అయితే ప్రస్తుత కాలంలో వంద సంవత్సరాలు జీవించటం అత్యంత ఆదురు. కానీ సిద్దిపేట పట్టణంలోని 15 వ వార్డు ఇమాంబాద్ లో నిమ్మల రాములు వంద సంవత్సరాల వేడుకలను ఆదివారం నాడు అత్యంత ఘనంగా నిర్వహించారు. రాములు కు ఏడుగురు ఆడపిల్లలు, ఒక కుమారుడు. వీరి భార్యా పిల్లలు మొత్తంగా 68 మంది పెద్ద కుటుంబం. వందేండ్ల వేడుకలను మనువలు, మునిమనువల మధ్య ఆనందంగా పుట్టిన రోజు వేడులకను జరుపుకున్నారు. వందేళ్ల జీవితానికి సార్ధకత చేకూరిందని, నాలుగు తరాలను చూడటం సంతోషంగా ఉందంటూ రాములు తన సంతోషాన్ని పంచుకున్నారు.

## కస్తూర్బా బాలికల విద్యాలయం ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 14, (ప్రజాజ్యోతి) :** సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్ గ్రామం లోని కస్తూర్బా బాలికల విద్యాలయం ను జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిజిస్టర్‌లను పరిశీలించి బోధన, హాజరు వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులతో భోజనం నాణ్యతపై మాట్లాడి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యాలయం నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.

# అధైర్య పడొద్దు అండగా ఉంటా



**చిన్నకోడూరు సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి) :**అధైర్య పడొద్దు నేను అండగా ఉంటానంటూ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ మృతుల కుటుంబాలకు భరోసానిచ్చారు. ఇటీవల పలు కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. అల్లిపూర్ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అదేవిధంగా గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ లక్ష్మణ్ భార్య ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. మండల కేంద్రానికి చెందిన గుడిసె సుశీల, దొంతరబోయిన శ్రీనివాస్ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాలను పరామర్శించి నేనున్నానంటూ ధైర్యం చెప్పారు అదేవిధంగా మండలంలోని ఆయా గ్రామాలలో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి హరీష్ రావు ఓదార్చారు. కార్యక్రమంలో భారస పార్టీ మండల అధ్యక్షులు కామిని శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి మరణం పట్ల మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ సంతాపం





**బెజ్జంకి సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి):** కోహెడ మండలంలోని శనిగరం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి మరణం పట్ల, కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ సంతాపం తెలిపారు. సర్పంచ్‌గా, సింగిల్ విండో చైర్మన్‌గా, ఎంపీపీగా, జడ్పీటీసీగా నాలుగు దశాబ్దాల కాలం ప్రజాసేవ చేసి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాలలో తనదైన ముద్ర వేసుకొని, మచ్చలేని నాయకుడిగా పేరు తెచ్చుకున్న కర్ర శ్రీహరి మృతి చెందడం పట్ల మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కర్ర శ్రీహరి మృతి చెందారని, నిబద్ధత, నిజాయితీ కలిగిన ఆయన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని వినోద్ కుమార్ అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు, ముఖ్యంగా కోహెడ మండల ప్రజానీకానికి కర్ర శ్రీహరి మృతి తీరని లోటు అని వినోద్ కుమార్ పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని చెబుతూ వారి కుటుంబ సభ్యులకు వినోద్ కుమార్ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి






చేర్యాల,సెప్టెంబర్ 14(ప్రజాజ్యోతి): చేర్యాల మండలంలోని కాశగుడిసెల గ్రామంలో ఆదివారం నూతన గ్రామపంచాయతీ భవనానికి జనగామ డిసిసి అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి శంకుస్థాపన చేశారు.అనంతరం పలు గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ము రవి,బ్లాక్ అధ్యక్షులు,మంజె మల్లేశం,తాజా మాజీ సర్పంచ్ షేక్ సమీర్,గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ షరీఫ్,ఏఎంసి వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి,టౌన్ ప్రెసిడెంట్ దాసరి శ్రీకాంత్ , ఆకునూరు మాజీ ఎంపిటిసి తాటికొండ వేణు , రాంపురం మాజీ సర్పంచ్ రంగు శంకర్ , సీనియర్ నాయకులు ఆదెపు చంద్రయ్య ,యూత్ కాంగ్రెస్ బందిగ రాకేష్ గారు, అందె నాని బాబు, భూమని బాలరాజ్, షేక్ హుస్సేన్, కమాల్, బాబా,ఫకీర్ అహ్మద్, ఎక్రమద్దీన్, అలీబ్, గౌస్, కాసీం దావుద్, హుస్సేన్, హజ్రత్, మహబూబ్ మధార్, అజీజ్, అజ్జు, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన లైసెన్స్డ్ సర్వేయర్ సప్లిమెంటరీ పరీక్షలు



**సిద్దిపేట, సెప్టెంబర్ 14, (ప్రజాజ్యోతి):** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం జరిగిన లైసెన్స్డ్ సర్వేయర్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ కే. హైమావతి తెలిపారు. రెండు నెలల ప్రత్యేక శిక్షణ పొందిన అభ్యర్థుల కోసం నిర్వహించిన ఈ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ స్వయంగా సందర్శించి పర్యవేక్షించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పకడ్బందీగా పరీక్షలను నిర్వహించామని కలెక్టర్ తెలిపారు.ఉదయం జరిగిన సెషన్‌లో ముప్పై ఒక మంది అప్లై చేసుకోగా ముప్పై ఒక మంది హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన సెషన్‌లో యాభై ఒక మంది అప్లై చేసుకోగా యాభై ఒక మంది హాజరయ్యారని, ఒకరు గైర్హాజరయ్యారని అధికారులు తెలిపారు. కలెక్టర్‌తో పాటు ఏడి సర్వే ల్యాండ్ వినయ్ కుమార్, డిఆర్ఓ నాగరాజమ్మ, డిగ్రీ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వంటేరు వజ్రమ్మ దశ దిశ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రులు



**గజ్వేల్ సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి** గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి వంటేరు వజ్రమ్మ దశ దిశ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రులు.సిద్దిపేట జిల్లా జగదేవ పూర్ మండల కేంద్రం లోనీ కే సి రెడ్డి ప్రవీణ్ రెడ్డి ప్రైవేట్ గార్డెన్ లో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు మాజీ మంత్రులు హాజరై వంటేరు ప్రతాప్ రెడ్డిని కలిసి వారి మాతృమూర్తి వజ్రమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు , సబితా ఇంద్రారెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎంపీ వినోద్, సునీత లక్ష్మారెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, పద్మ దేవేందర్ రెడ్డి మరి జనార్ధన్ రెడ్డి, దేశపతి శ్రీనివాస్,కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు, జైరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ గెల్లు శ్రీనివాస్, రాకేష్ రెడ్డి, గ్యాదరి బాలమల్లు, ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ఫరూక్ హుస్సేన్ హుస్సేన్, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు జడ్పిటిసిలు ఎంపీపీలు ఏసిఎస్ చైర్మన్లు ఆత్మ కమిటీ చైర్మన్ మార్కెట్ కమిటీ చైర్మన్ లు సర్పంచులు ఎంపీటీసీలు మండల పార్టీ అధ్యక్షులు అన్ని పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.